రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



మంగళవారం | 9-6-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 697 పేజీలు: 2 వెల : రూ.2

## జీవన శైలిలో..
# యోగా ఒక భాగం

✳ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ✳ మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉంటాం ✳ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ✳ కందుకూరులో యోగాంధ్ర ✳ యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ప్రజలు



కందుకూరు, జూన్ 8 (జాతీయవార్త): ప్రజల జీవనశైలిలో యోగాంధ్ర ఒక భాగం కావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈనెల 21 తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నాహకంగా సోమవారం కందుకూరులో సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డుపైనే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ హిమవంశి, మున్సిపల్ కమిషనర్ అనూష తదితరులతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ భంగిమల్లో యోగాసనాలు వేసి ప్రజలకు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశారు. ప్రజల జీవన శైలిని మెరుగుపరిచేందుకు యోగ ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు వంటి వారు 75 ఏళ్ల వయసులో కూడా ఎంతోచలాకిగా ఉంటున్నారంటే యోగా చేయడమే కారణమన్నారు. ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాన్ని తమ దైనందినజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉంటామన్నారు. రోజుకు గంటపాటు యోగా చేస్తే ఎటువంటి వ్యాధులు దరిచేరవని, ఆరోగ్యవంతంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, టిడిపి నాయకులు మల్లేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, ప్రజలు పాల్గొన్నారు.














జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



**ప్రకాశం**



## ఎఫ్ఎల్ఎన్ శిక్షణ పరిశీలన

**కందుకూరు, జూన్8 (జాతీయ వార్త):**కందుకూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న జ్ఞాన ప్రకాశ్ 3.0 ఎఫ్ఎల్ఎన్ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని స్టేట్ రిసోర్స్ పర్సన్స్ అర్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు శిక్షణా తరగతులను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు.విద్యార్థుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దేందుకు పాఠశాలల్లో టీఎల్ఎం కార్నర్, డ్రాయింగ్ కార్నర్, బుక్స్ కార్నర్ వంటి అభ్యాస వనరులను ఏర్పాటు చేయాలని సూచించారు. తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్ది విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తిని పెంపొందించాలని తెలిపారు.అలాగే కరికులం గోల్స్ ఆధారంగా నిర్దేశించిన అభ్యాస లక్ష్యాలను సాధించేలా బోధన కొనసాగించాలని, పాఠ్యపుస్తకాన్ని ప్రధాన బోధన వనరుగా ఉపయోగిస్తూ విద్యార్థి కేంద్రిత బోధన చేపట్టాలని పేర్కొన్నారు. ఆటలు, పాటలు, కార్యకలాపాల ద్వారా జాయ్‌ఫుల్ లెర్నింగ్ వాతావరణాన్ని కల్పించి ప్రతి విద్యార్థి చురుకుగా పాల్గొనేలా చూడాలని సూచించారు.విద్యా క్యాలెండర్‌ను అనుసరించి నిర్దేశిత సమయానికి అన్ని అంశాలను బోధించాలని, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ లక్ష్యాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోర్స్ ఇన్‌చార్జి, ఎంఈఓ-1 ఎం.ఎన్.కే. శర్మ, కోర్స్ డైరెక్టర్ కె. సుబ్బారెడ్డి మరియు డీఆర్‌పీలు పాల్గొన్నారు.

## టిఆర్ఆర్ కళాశాలలో
## అడ్మిషన్లు ప్రారంభం

**కందుకూరు, జూన్8 (జాతీయ వార్త):**టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరులో 2026 -27 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినీ విద్యార్థుల నుండిదరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం. రవి కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. తమ కళాశాలలో బీఎస్సీ విభాగంలో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ లలో మేజర్ కోర్సులు, జువాలజీ, కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్ లలో మైనర్ కోర్సులు; బిఏ విభాగంలో ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, స్పెషల్ ఇంగ్లీష్ మేజర్ కోర్సులు, హిస్టరీ , స్పెషల్ తెలుగులలో మైనర్ కోర్సులు;బీకాం విభాగంలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు ఉపాధి ఆధారిత బి ఎఫ్ ఎస్ ఐ (బ్యాంకింగ్ ఫైనాన్స్ సెక్టార్ ఒ ఇన్సూరెన్స్) మేజర్ కోర్సులు ఉన్నాయని తెలియజేశారు. తమ కళాశాలలో నెట్, స్లెట్, పీహెచ్డీ చేసి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన, ఎంతో అనుభవం కలిగిన అధ్యాపకులతో అత్యున్నత విద్యాబోధన అందించబడుతుందని తెలిపారు. అత్యుత్తమమైన సైన్స్ ల్యాబ్స్, క్షేత్ర పరిశీలనకు అవకాశం ఉన్న 5 ఉద్యానవనాలు, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా బోధన తమ కళాశాల ప్రత్యేకతలని ప్రిన్సిపాల్ ప్రకటించారు. 40 వేల పుస్తకాలతో, డిజిటల్ సౌకర్యాలు గల అధునాతన లైబ్రరీ, విశాలమైన క్రీడా మైదానం, విద్యార్థిని మరియు విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలోనే హాస్టల్ వసతి, పోటీ పరీక్షలకు మరియు ఉన్నత విద్య ఎంట్రన్స్ పరీక్షలకు విద్యార్థులను తయారు చేయడం తమ కళాశాలలో నిరంతర ప్రక్రియలని ప్రిన్సిపాల్ తెలియజేశారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగు సాధించి, అటానమస్ ప్రభుత్వ కళాశాలగా గుర్తింపు పొంది, రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని, అన్ని సబ్జెక్టులలో 90 శాతం పైగా ఉత్తీర్ణత సాధించి, మూడో సంవత్సరంలో అడుగిడుతున్నదని తెలిపారు.ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాలలో బీజజ యూనిట్ పునరుద్ధరణ జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలియజేశారు.




### కూటమి ప్రభుత్వం.. ప్రజలను..

# వెన్నుపోటు పొడిచింది

**❋ ఎన్నికల ముందు చంద్రబాబు అమలుకాని హామీలిచ్చారు ❋ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం లేదు ❋ రెండేళ్ల పాలనంతా వంచనే ❋ వైసీపీ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్**



**కందుకూరు, జూన్8 (జాతీయ వార్త):** రాష్ట్రంలో అబద్ధాల హామీలతో అధికారంలో కొచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తీవ్రంగా ధ్వజమెత్తారు. స్థానిక పామూరు రోడ్‌లోని ఎస్ వి ఎస్ కళ్యాణ మండపం లో సోమవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సెమినార్లో పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ఎక్కడా అవినీతి జరగకుండా జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో సంక్షేమం అందించామని, సంక్షేమమే అజెండాగా డిబిటి, నాన్ డిబిటి ద్వారా లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా నాలుగు లక్షల 58 వేల 361 కోట్ల రూపాయల జమ చేయడం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాల డబ్బులన్నీ కూటమి ప్రభుత్వంలో ఎటుపోతున్నాయని ప్రశ్నించారు. దోచుకో దాచుకో పంచుకో పథకం ద్వారా బాబు ఇచ్చిన షూరిటీ మోసం గ్యారెంటీగా మారిందని విమర్శించారు. యువత,మహిళలు, రైతుల తోపాటు అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం మోసం చేసి ముంచిన విధానాన్ని ప్రజలకు స్పష్టంగా అవగతం చేసుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ వలన ఇబ్బందులు పాలైన అన్ని వర్గాల ప్రజలు నిలదీయటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతిని అమలు చేయకుండా యువతను మోసం చేసింది. కూటమి ప్రభుత్వం చేతకాని విధానాల వలన డిఎస్సీని అవకతవకలతో నిర్వహించి అర్హులైన వారికి కూడా ఉద్యోగం దొరకకుండా మోసం చేసింది. ఆడబిడ్డలకు 1500 నెలనెలా ఇస్తానని అబద్ధాలు చెప్పి, అమ్మ ఒడిని అందరికీ అమలు చేయకుండా నిట్ట నిలువునా మహిళలను దగా చేసిందని అన్నారు. అన్నదాతను మోసం చేసి రెండేళ్లుగాను ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ పథకాన్ని అరకొరగా అమలు చేశారు. 50 ఏళ్లకే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు పెన్షన్ ఇస్తానన్న పథకానికి పంగనామాలు పెట్టి ప్రతి నెల ఇవ్వాల్సిన పెన్షన్లు కోత పెట్టిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అయితే నేను అభివృద్ధి చేస్తున్నానని ప్రెస్ మీట్ లు పెట్టి సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప పొడిచింది ఏమీ లేదన్నారు. రోడ్లకు అటుపక్క ఇటుపక్క నాలుగు అడుగులు వెడల్పు చేసి మధ్యలో డివైడర్లు వేసి వాటి మధ్యలో స్తంభాలను నిలబెట్టి వాటికి ఎమ్మెల్యే పార్టీ రంగులు లైటింగ్ వేసుకొని ఆ చివర ఈ చివర పెద్దపెద్ద హోర్డింగులు వేసుకొని అభివృద్ధి అంటే ఇదే అని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప మరొకటి ఏమి లేదని అన్నారు. ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నిస్తున్న హోర్డింగులు వేసుకుంటానని చెప్పి ఓట్లు అడిగావా లేక సూపర్ సిక్స్ హామీలు పథకాలు అమలు చేస్తానని ఓట్లు అడిగావా చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. జగనన్న ఇస్తానన్న పథకాలే కాకుండా మరిన్ని ఇస్తామని ప్రజలను నమ్మ పలికి ఇప్పుడు వాటిని గాలికి వదిలేయటం మీ కూటమి ప్రభుత్వానికి చెల్లుబాటు అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడారు. కార్యక్రమంలో తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి ముప్పవరపు కిషోర్, షేక్ రఫీ, అనుమోలు లక్ష్మీనరసింహం,ఈదర రమేష్,నన్నం పోతురాజు,నోటి వెంకటేశ్వర్ రెడ్డి, బిల్లా రమణయ్య, బద్దిపూడి జయరావు, రావుల కొల్లు బ్రహ్మానందం, ఉచ్చులూరు రవీంద్ర, మర్లపాటి ఆదాము,యరమాల నాగభూషణం, చెరుకూరి బ్రహ్మయ్య, వల్లూరి కోటేశ్వరరావు, నల్లమోతు చంద్రమౌళి, పెన్నా కృష్ణయ్య, పులి రమేషు, కట్టా హనుమంతరావు, గేరా. మనోహర్, ఇరపని అంజయ్య, జాగర్లమూడి రాంబాబు, దామా రమేషు, మల్లికార్జున, పల్నాటి చెన్నయ్య, షేక్ రహీమ్, గుత్తా గోపి, గొర్ల రమేషు, చంద్రశేఖర్, పి వెంకట రమేష్, ఆదినారాయణ రెడ్డి, దేవిశెట్టి.రాజేష్, సురేందర్ రెడ్డి, పాలవెల్లి అమర్నాథరెడ్డి,బిల్లా రమణయ్య, కాపులూరి మధుసూదన్, బద్దిపూడి ప్రభాకర్ రావు, కాట్రగడ్డ వెంకట్రావు, సయ్యద్ దస్తగిరి భాష, వకా శ్రీనివాసరెడ్డి, గోగినేని రామాంజనేయులు, పాటి రమేష్,జంగిలి సుబ్బారావు, తాటిపర్తి రమేష్,డి ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల.వసంత లక్ష్మి,రమాదేవి, కామేశ్వరి, జంపని అనురాధ, ధరణి, అత్యాల బుజ్జి, పేముల జ్యోతి, ఆదాంబి తదితరులు పాల్గొన్నారు. ముందుగా దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండేళ్ల దగా పరిపాలన గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్లో ప్రారంభించి తిలకించారు. వెన్నుపోటుకు రెండేళ్లకు నిరసనగా నల్ల బెలూన్లను ఎగురవేసి కూటమి ప్రభుత్వ విధానాలు నశించాలని నినదించారు.








Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546